ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)

6-12 జూన్ 1986
శ్రీ అక్షయ నామ సం వైశాఖ బ చతుర్దశి
సంపుటము 78 : సంచిక 39
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు. 2-50
పోస్టులో 6నెలల చందా రు. 71.50
పోస్టులో 12నెలల చందా రు. 143.00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

## విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి సుమలత
(ఫొటో వి సత్యమూర్తి)

**కథలు :**

సినిమా(య)! 14
అభిమన్యుడు చావలేదు 24
మిధ్యాబింబాలు 46
పునర్జన్మ 64

**సీరియల్ నవలలు:**

కాల్‌గర్ల్ 8
సర్పయాగం 18
బలికోరిన ప్రేమ 28
జీవితం చేజారిందా? 40

**వ్యాసాలు, శీర్షికలు :**

ఉత్తరాలు-4, సెక్సు ఎడ్యుకేషన్ అవసరమా-చర్చ-16, వ్యక్తిగతం, వారఫలం-22, ఇ'వేమన' పద్యాలు-26, డాక్టర్ సలహాలు-33, చెర్నొబిల్-బరువు నీరు- గ్రాఫయిట్- ప్రమాదం-34, ప్రశ్నావళి-38, ధర్మపథం-44, ఇద్దరూ ఉద్యోగస్తులైతే'-52, ఫాల్గుణి డైరీ-53, జయసుధ సమాధానాలు-54, అభిమాన తారలపై అభిప్రాయం'-55, సినిమా విశేషాలు-56, కెమెరా కవి, దర్శక నిర్మాత వి ఎస్ ఆర్ స్వామి-60, హైదరాబాద్ నోట్‌బుక్-62

# డాక్టర్ కె. ఎల్. రావు అస్తమయం

ప్రపంచ ప్రఖ్యాతిని అందుకున్న ఇంజనీరు, కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు (84) మే 18వ తేదీ తెల్లవారుజామున హైదరాబాదులో మరణించారు. గత కొన్ని నెలలుగా అస్వస్థులుగా ఉన్న ఈయన నిద్రలోనే తమ అంతిమ శ్వాస విడిచారు.

కె. ఎల్. రావుగా అందరికి తెలిసిన శ్రీ కానూరు లక్ష్మణరావుగారు కృష్ణాజిల్లా కంకిపాడులో జన్మించారు.

మదరాసులో ఇంజనీరింగ్ చదివి గిండీ ఇంజనీరింగ్ కళాశాలనించి ఎం.ఎస్. సి. (ఇంజనీరింగ్) డిగ్రీ తీసుకున్నారు. బర్మింగ్‌హాం విశ్వవిద్యాలయం నించి ఇంజనీరింగ్‌లో పి.హెచ్. డి. పొందారు. ఇంగ్లాండు లోని లఫ్‌బరీ కాలేజిలో సీనియర్ లెక్చరర్‌గా పని చేసారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత 1946లో ఇంగ్లాండు నించి తిరిగి వచ్చారు అప్పటి మదరాసు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ రామమూర్తి శ్రీ రావుగారికి ప్రభుత్వ ఇంజనీరుగా ఉద్యోగం ఇచ్చారు

1950లో కేంద్ర జల విద్యుత్ మండలి డైరెక్టరుగా నియమితులైన శ్రీ రావు ఆ పదవీకాలం పూర్తయిన తరువాత నుంచి దాని సభ్యులుగా కొనసాగారు

ఒక్క భాక్రానంగల్ ప్రాజెక్టును మినహాయిస్తే దేశంలో అన్ని భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణంలో శ్రీ కె ఎల్ రావుగారి పాత్ర ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉన్నది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో శ్రీ రావు ప్రముఖ పాత్ర వహించారు

శ్రీ రావు రాసిన గ్రంథాలు కొన్ని ఇప్పటికే సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలుగా ఉన్నాయి కొన్ని పుస్తకాలను ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులు అధ్యయనం చేస్తున్నారు

అంతే గాకుండా ఆయన మూడు వందలకు పైగా పరిశోధనా వ్యాసాలను ప్రసంగ పాఠాలను రచించారు

1960లో ఆయనకు ఆంధ్ర విశ్వ విద్యాలయం డాక్టరేట్ ఆఫ్ ఇంజనీర్స్ గౌరవ పట్టాను ప్రదానం చేసింది

1962లో విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి లోకసభకు ఎన్నికైన శ్రీ రావు 1963 నుంచి 1973 వరకు నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా పని చేసారు



శ్రీ రావు ఇంజనీరుగా ప్రదర్శించిన ప్రతిభకు అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులను అందుకున్నారు

1963లో పద్మభూషణ్ అవార్డును పొందారు శ్రీ రావు ఇంజనీరుగా చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు మూడుసార్లు రాష్ట్రపతి అవార్డులు లభించాయి

అంతే గాకుండా శ్రీ రావు యునైటెడ్ నేషన్స్ కమిటీ ఆన్ నేచురల్ రిసోర్సెస్‌కు ఛైర్మన్‌గా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్సుకు అధ్యక్షులుగా, కేంద్ర జల విద్యుత్ మండలి ఛైర్మన్‌గా అనేక గౌరవ పదవులను నిర్వహించారు

శ్రీ కె ఎల్ రావుగారికి భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు ఆయన మరణంతో దేశం ఒక గొప్ప శాస్త్రవేత్తని, ప్రజాసేవా పరాయణుడిని కోల్పోయిందంటే అతిశయోక్తి కాదు

మే 19వ తేదిన హైదరాబాదు నించి విజయవాడ తీసుకు వచ్చిన శ్రీ రావుగారి భౌతిక కాయానికి మంగళ వారం సాయంత్రం కృష్ణానది తీరంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి ప్రత్యేకంగా నిర్మించిన వేదికపై ఏర్పాటు చేసిన చితికి డా రావుగారి పెద్దకుమారుడు శ్రీ అశోక్ నిప్పు అంటించారు పలువురు బంధు మిత్రులు, పుర ప్రముఖులు, పౌరులు ఎంతో మంది ఆయనకి తమ నివాళులు అర్పించారు

(ఒ వి)